# అల్లరి
ALLARI



## రంగులేయండి






చుక్కల ఆధారంగా బొమ్మ గీసి, రంగులు వేయండి.

## తమాషా ప్రశ్నలు

- ఎవరూ కొనని పత్రిక?
  **- పెళ్లి పత్రిక**
- ప్రతి వస్తువుకూ ఉండే కారం?
  **- ఆకారం**
- డ్రైవింగ్ రాని డ్రైవర్?
  **- స్క్రూ డ్రైవర్**

## మంచిమాట

ప్రపంచాన్ని
మార్చే ఆయుధం..
చదువు
మాత్రమే!

## తెలుగు కథ

# నా కాలు

**ఒకనాడు** పరమానందయ్య.. తన శిష్యులతోని గల్లి ఆయినెకు అచ్చిన ఊర్లన్ని దౌరగొట్టి అచ్చిండు. తిరిగి తిరిగి అచ్చిండాయె! కాళ్లు ఒక్కటే పీకవట్టినయి. రాత్రి అయ్యేసరికి నొప్పి కొంచెం ఎక్వయ్యింది. ఇగ నొప్పి వట్టలేక.. ఇద్దరు శిష్యులను పిలిశి, శెరోకాలు వొత్తుమని జెప్పిండు. ఇద్దరు శిష్యులు నపరో కాలు ఒత్తి గురువుకు సేవ జేసిండ్లు. ఎడుమకాలు ఒత్తిన శిష్యుడు.. తెల్లారినంక పనిమీద పక్కూరికి పోవాల్సి అచ్చింది. పరమానందయ్యకు కాళ్లనొప్పి తక్వగాక పోయెటాళ్లకు.. నిన్న కుడి కాలు ఒత్తిన శిష్యుణ్ని పిలిశిండు. రెండు కాళ్లు ఒత్తుమని అడిగిండు. దానికాడు ''నేను ఒత్తనంటె ఒత్త!'' అన్నడు. ''ఎందుకు ఒత్తవురా!?'' అని గురువు అడిగిండు. దానికాడు.. ''నాది కుడికాలే! ఎడుమ కాలు నాది గాదు. గా కాలు నేను ఒత్త!'' అని శెప్పి, ఒక్క కుడి కాలే ఒత్తుకుంట కూసున్నడు. తెల్లారెటాళ్లకు ఎడుమకాలు మస్తుగ ఉబ్బింది. అంతట్లకే ఊరికి వోయిన శిష్యుడు అచ్చిండు. అప్పటికి గురువు నిద్రల్నే ఉన్నడు. ఉబ్బిన ఎడుమకాలును సూసి.. అది ఎందుకు ఉబ్బిందో మతలవు దెలుసుకున్నడు. ఎంటనే ఇంకో శిష్యుని తానకు వొయ్యి.. ''నా కాలు నువ్వు ఒత్తవా? నీ సంగతి జెప్పుత సూడు!'' అనుకుంట కోపంతోని ఇంటి బైటికి అచ్చిండు. అక్కడ కనవడ్డ ఓ బండను దీసుకచ్చి.. నిద్రవోతున్న గురువు కుడికాలు మీద ఎత్తేశిండు. గంతే.. లబోదిబో అని మొత్తుకున్నడు గురువు.

**... ✍ పత్తిపాక మోహన్**



## చెప్పుకోండి



- పొద్దుటూరి చెట్లలో పొదిలింది చెళవాయి. చూసేవారే కానీ.. పట్టేవారు లేరు?
  **- సూర్యుడు**
- చమురులేని దీపం. గాలిలో ఎగిరే దీపం. వానకు ఆరని దీపం?
  **- మిణుగురు పురుగు**
- చక్కగా పెట్టడానికి వీలవుతుంది. తీయడానికిపోతే చెరిగిపోతుంది?
  **- ముగ్గు**

## మీకు తెలుసా?

శరీరంలో వేడిని తగ్గించి.. చలువను పెంచే పుచ్చకాయను మెచ్చనివారు ఉండరు. అయితే, బ్రెజిల్‌లోని రియోకార్లోలో మాత్రం ఇందుకు విరుద్ధం. అక్కడ పుచ్చకాయపై నిషేధం అమల్లో ఉంది. ఎల్లో ఫీవర్‌కు కారణం అవుతున్నదనే ఆరోపణతో.. 18వ శతాబ్దంలోనే ఆ ప్రాంతంలో పుచ్చకాయను నిషేధించారు. అప్పటినుంచీ నిషేధం కొనసాగుతున్నది. దీంతో అక్కడివారు పుచ్చకాయను తినడమే మానుకున్నారు.



## మంచిమాట

**ధనపతి సఖుడై యుండియు**
**నెనయంగా శివుఁడు భిక్షమెత్తఁగ వలెనన్**
**తనవారి కెంత కలిఁగిన**
**తన భాగ్యమె తనకుఁగాక తథ్యము సుమతీ!**

**తాత్పర్యం :** ధనానికి పతి అయిన కుబేరుడు.. తనకు స్నేహితుడైనా, శివుడు భిక్షం ఎత్తాల్సి వచ్చింది. అలాగే, తన వారికి ఎంత ధనం ఉన్నప్పటికీ, అది తనకు ఉపయోగపడదు. తన అదృష్టఫలమే తనకు లభిస్తుంది. పరుల సొమ్ము.. ఎన్నటికీ మనకు చెందదు.